

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 9 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# తెలంగాణను దగా చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి

## కోదాడ పురపోరులో బీజేపీని ఆదరిస్తే కేంద్రం నిధులతో అభివృద్ధి చేస్తాం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచందర్ రావు



**కోదాడ, మేజర్ న్యూస్:** తెలంగాణను దోచుకుంటున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థుల తరఫున ఆదివారం రంగా థియేటర్ చౌరస్తా వద్దజరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణను కాపాడేది బిజెపి అని అన్నారు. బిజెపి అంటే ఆ రెండు పార్టీలకు భయమని విమర్శించారు. ఫోన్ టాపింగ్ కేసులో ఆ ముగ్గురు బి ఆర్ ఎస్ నేతలను కాపాడుతుంది రేవంత్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ బి ఆర్ఎస్‌లది విడదీయలేని అనుబంధం అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో మాపార్టీ అభ్యర్థులను బెదిరించి నామినేషన్ విత్ డ్రా చేయించారని విమర్శించారు. రాష్ట్రంలో 10 సంవత్సరాలలో బారాస లక్షల కోట్ల దోచుకుందని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అదే బాటలో అవినీతికి పాల్పడుతుందని, రాష్ట్రంలో దోపిడీ అవినీతి అంతం కావాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో అవినీతికి తావు లేకుండా పాలన జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి, రాబోయే సాధారణ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర (మిగతావార్త 2వ పేజీలో)

# 48 గంటల ముందు నుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించరాదు

## ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కు ముగిసే సమయానికి నిర్దేశించిన 48 గంటల ముందు నుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం నిర్వహించకూడదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఎన్నికలలో పోటీలో ఉండే అభ్యర్థులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తూ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఈనెల 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసే 48 గంటల ముందు నుండి ఎలాంటి ఎన్నికల ప్రచారం చేయకూడదని చెప్పారు. ప్రత్యేకించి ఎన్నికలకు సంబంధించి పోటీలో ఉన్నవారు, రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు,సమావేశాలు, ఊరేగింపుల వంటివి నిర్వహించరాదని తెలిపారు. అంతేకాక వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎన్నికల ప్రచార విషయాన్నీ ప్రదర్శించరాదని, ఆయా పోలింగ్ ప్రాంతాలలోని ప్రజలను ఆకర్షించే ఉద్దేశంతో ఎలాంటి కార్యక్రమాలను చేపట్టకూడదని, ఎన్నికల ప్రచార విషయాన్ని ప్రచారం చేయకూడదని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి పై కార్యక్రమాలు చేపట్టినట్లయితే నిషేధిత ఆజ్ఞలను ఉల్లంఘించిన వ్యక్తికి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష ,జరిమానా విధించబడుతుందని స్పష్టం చేశారు.అందువల్ల ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు సహకరించాలని కోరారు.

# గాలింపు చర్యలు చేపట్టాం

## కలెక్టర్ బి. చంద్రశేఖర్




**నిడమనూరు, మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం, ముకుందాపురం వద్ద గల ఎన్ఎస్పీ కెనాల్ లో శనివారం రాత్రి కారు అదుపు తప్పి పడిపోయిన సంఘటనపై రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఎస్ డి ఆర్ఎఫ్ బృందాలు తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం (మిగతావార్త 2వ పేజీలో)

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ బందోబస్తు

**బందోబస్తు నిర్వహణకు 1250 మంది పోలీస్ సిబ్బంది**

**ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి**

**సోమవారం సా.5 గంటలకు ప్రచార సమయం ముగుస్తుంది**

**ప్రచార సమయం ముగిశాక ఎవ్వరూ ప్రచారం చేయొద్దు**

**స్థానికేతరులు, ఓటర్లు కానివారు ఎన్నికలు జరిగే ప్రాంతంలో ఉండవద్దు**

**ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి**

**ఉచితాలు, బహుమతులు, డబ్బు, మద్యం లాంటివాటితో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయొద్దు.. ప్రత్యేక బృందాలతో పటిష్ట నిఘా ఉన్నది**

**-సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నరసింహ**



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లాలో ఈనెల 11న సూర్యాపేట,తిరుమలగిరి,కోదాడ, హుజూర్నగర్,నేరేడుచర్ల మున్సిపాలిటీలకు జరగనున్న రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకున్నామని . ఎస్పీ నరశింహ ఐపీఎస్ అన్నారు.ఎన్నికలను ఇతర శాఖల వారితో సమన్వయంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తాం అని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తుతో ,పోలీసు నిఘా ఉన్నది అన్నారు, ప్రలోభాల ను నిర్మూలించి ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తున్నాము అన్నారు. దీనికోసం ప్రత్యేక నిఘా బృందాలు పని చేస్తున్నాయని తెలిపినారు. అదనపు ఎస్పీలు, డిసీపిల ఆధ్వర్యంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్ (మిగతావార్త 2వ పేజీలో)

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కట్టంగూర్, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో వెంకట్రామ నర్సింగ్ హోమ్, నకిరేకల్ మరియులయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఉచిత డయాబెటిక్ ఫుడ్ అండ్ జనరల్ సర్జరీ హెల్త్ క్యాంపును ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా క్యాంపు ని కట్టంగూరులో ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా దాదాపు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామ నర్సింగ్ హోమ్, నకిరేకల్ నిర్వాహకులు డాక్టర్ రౌత్ వీరబ్రహ్మం, డాక్టర్ రౌతు శిరీష, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్,



ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు గోశిక గోమాపతి, ఐతగోని లక్ష్మీనారాయణ గౌడ్, మాదగోని రామకృష్ణ, పంచాయతీ వార్డు సభ్యులు కానుగు శీను, ఐతగౌని సైదమ్మ ఏనుగు సైదులు, ఏకుల సుజాత సైదులు, పులకరం శ్రీను, ఆసుపత్రి సిబ్బంది స్వామి, నాగభూషణం, సరిత, ఇమ్రాన్, పూజ, అనిల్, సుధీర్, సైదులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా : బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రాజమణి



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:9వ వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అవార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రాజమణి అన్నారు.వార్డులో అన్నిరకాలసమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరిస్తారని అన్నారు. పెన్షన్లు రాని వృద్ధులకు, వితంతులు, వికలాం గులకు పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేస్తామనిఅన్నారు. వార్డులోమౌలిక సదుపాయాల కల్పనకు అహర్నిశలు పనిచేస్తానని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే అభివృద్ధి సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు పూర్తిస్థాయిలో అందిస్తారని తెలిపారు. ప్రజలు తనపై నమ్మకంతో తన ఓటు వేసి గెలిపిస్తే ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆమె అన్నారు. తొమ్మిదో వార్డులో ఇందిరా కాలనీ ఎదురుగా ఉన్న దేవస్థానం స్థలంలో సబ్స్టేషన్ ఏర్పాటు చేశారని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, ప్రజలకు మెరుగైన సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. లేనిపక్షంలో ఎంతవరకైనా పోరాటం చేస్తానని తెలిపారు.

## చామ్లేడ్‌లో రేపటి నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం చామ్లేడ్ గ్రామం లో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని చామ్లేడ్ గ్రామంలో భారీ ఎత్తున జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 10వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఈ క్రీడా సంబరం, జిల్లాలోని క్రికెట్ ప్రేమికులకు కనువిందు చేయనుంది.గ్రామ క్రీడాకారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరగనున్న ఈ పోటీల్లో జిల్లానలుమూలల నుండి ప్రముఖ జట్లు తలపడనున్నాయి. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి ,పండుగ వేళ గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొల్పడానికి ఈ టోర్నమెంట్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభం: ఫిబ్రవరి 10, 2026.వేదిక: చామ్లేడ్ గ్రామ క్రీడా మైదానం. బహుమతులు: గెలుపొందిన విజేతలకు భారీనగదు బహుమతితో పాటు ఆకర్షణీయమైన ట్రోఫీలను అందజేయనున్నారు.ఈ పోటీలను విజయవంతం చేయాలని, క్రీడాకారులు క్రమశిక్షణతో ఆడి తమ ప్రతిభను చాటాలని గ్రామ పెద్దలు కోరారు. ఆసక్తి గల జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు పగిడిమర్రి మహేష్‌రాంబాబు.

## లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా తన కూతురు కుంభం కీర్తి రెడ్డి తో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదివారంస్వాతి నక్షత్రం కావడం, అదే వారి జన్మ నక్షత్రం కావడం మరింత ఆనందాన్ని కలిగిస్తోంది

## దీవించి గెలిపించినట్లయితే అభివృద్ధి చేసి చూపిస్తా



మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ మున్సిపల్ ఎన్నికలలో తనను దీవించి గెలిపించినట్లయితే వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎనిమిదో వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం 8వ వార్డులో విస్తృత ప్రచార నిర్వహించారు. తూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అన్ని వార్డులలో కెల్లా ఎనిమిదో వార్డును ముందంజలో ఉంచనున్నట్లు, చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## వార్డు సమస్యల పరిష్కారమే ధ్యేయం



కోదాడ, మేజర్ న్యూస్: 23వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారమే తన దేవమని అవార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వాడపల్లి రంగమ్మ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జరిగిన ఇంటింటి ప్రచారంలో ఓటర్లను తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇన్చార్జి ఓరుగంటి పాండు, సమన్వయకర్తలు ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, వాడపల్లి స్టాలిన్, గు డుగుంట్ల సాయి, మునగాల ధనలక్ష్మి, వెన్ను పుష్పావతి, గట్ల గౌతం, గంధం వెంకట సాయి, మునగాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో కరెంట్ నిలిపివేత

నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో సోమవారం ఉదయం 10:00 గంటల నుండి 5:00 గంటల వరకు నార్కట్ పల్లి టౌన్ లో జంక్షన్ నుండి కామినేని వైపు మరియు నల్గొండ రోడ్డు, మరియు యం యడవల్లి అగ్రికల్చర్ ఫీడర్ 10:00 నుండి 5:00 గంటల వరకు కరెంట్ సప్లై నిలిపివేస్తున్నట్లు టౌన్ లో రోడ్ వైడనింగ్ వర్క్ లో భాగంగా రోడ్డు కి ఇరువైపులా ట్రాన్స్ఫార్మర్స్ మరియు కరెంటు వైర్స్ షిఫ్టింగ్ చేయడానికి పవర్ సప్లై నిలిపి వేయడం జరుగుతుంది. కావున వినియోగదారులు గమనించిసహకరించగలని విద్యుత్ శాఖ ఏఈ కే.చంద్రశేఖర్ రావు తెలిపారు.

## రుక్మిణి సత్యభామ, సామెత శ్రీ మువ్వా వేణు గోపాలస్వామి కళ్యాణం



**త్రిపురారం, మేజర్ న్యూస్:** త్రిపురారం మండలం లోని బాబుసాయిపేట గ్రామంలో ఆదివారం వెలసి వున్న శ్రీ రుక్మిణి సత్యభామ, సామెత శ్రీ మువ్వా వేణు గోపాల స్వామి కళ్యాణం పూజారి వంశీ కృష్ణమా చార్యులు,కనగల రాజా శేఖరా శర్మ ఆధ్వర్యంలక్ వైభవంగా జరిగింది.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలుగుల మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్ను దేవస్థాన చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇటుక పల్లి భాస్కర్, కోశాధికారి నాగపురి రమేష్ ముఖ్య అతిధి సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు ,ఉప సర్పంచ్ జేరిపోతుల బాల నర్సయ్య ,వార్డు సభ్యులు కమిటీ సభ్యులు తోడేటి జహంగీర్, పలుగుల లింగయ్య, మాజీ సర్పంచ్ బాల్రాజ్, ఆలయ పూజారి, గ్రామస్తులు , పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



**మోత్కూర్, మేజర్ న్యూస్:** తనను ఆశీర్వదించి గెలిపించినట్లయితే 11 వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మాస్టారు పసల మరియన్న అన్నారు. ఆదివారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి తనకు ఓటు వేయమని ప్రచారం నిర్వహించారు. వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కారు గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంతోమంది ఉన్నత స్థానాలు పొందే విధంగా కృషి చేసిన మరియన్న పై ఓటర్ల ఆదరణ కనబడుతుంది. గత మున్సిపల్ ఎన్నికల్లో తన సతీమణి విజయ కొద్దిపాటి తేడాతో పరాజయం పొందిన దృఢ సంకల్పంతో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వలిగొండ, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని అరూర్ గ్రామంలోని బీసీ కాలనీలో ఆదివారం బొడ్డు నరేష్ గౌడ్ అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేస్తూ 5000 రూపాయలు ఆర్థిక సహాయంనీ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి వారి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు,గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ,బండారి చిన్న నర్సింహ రెడ్డి,దామెర అంజయ్య,సురకంటి నాగార్జునరెడ్డి,చందర్,నల్ల నవీన్,లక్ష్మణ్,రవి, మచ్చగిరి,మణి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీ అభివృద్ధి శూన్యం

**-అభివృద్ధి పై చర్చకు సవాల్**
**- కాళ్ళు మొక్కుడు కాదు అభివృద్ధి చూపించి ఓటు అడగాలి**
**-తుంగతుర్తి లో కుటుంబ పాలన నడుస్తుంది**
**-మున్సిపాలిటీ పీఠం బిఆర్ఎస్ కైవసం**

**తిరుమలగిరి, మేజర్ న్యూస్ :** తిరుమలగిరి మున్సిపాలిటీలో రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి శూన్యమని, తిరుమలగిరి మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని, తాను రాజకీయంలో రూ.5 లక్షలు సంపాదించినట్లు రుజువు చేపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటా అని సవాల్ విసిరారు. ఆదివారం తిరుమలగిరి మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బైక్ ర్యాలీ తో తిరుమలగిరి చౌరస్తాలో బైక్ ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా గాదరి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ పర్మిషన్ తో రోడ్ షో నిర్వహిస్తే ఎమ్మెల్యే ఒత్తిడి తో పోలీసులు రోడ్ షో ఆపాలని ప్రయత్నించారని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహారిస్తున్నారని , రానున్న రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, బిఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఎవర్ని వదలమని హెచ్చరించారు. అభివృద్ధి చూపించి ఓట్లు అడగాలి తప్ప, కాళ్లు మొక్కి ఓట్లు అడగడం ఏమిటని ప్రశ్నించారు. తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులందరూ గతంలో తన చుట్టూ తిరిగిన వాళ్లేనని



తెలిపారు. రేవంత్ రెడ్డి ఖబర్దార్.... తెలంగాణ జాతిపిత కేసీఆర్ ను తిడితే ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. 40 సంవత్సరాలనుండి తిరుమలగిరి మండలంలో ప్రజా జీవితంలో ఉంటూ ఎంతోమందికి సేవలందిస్తున్న సంకెపల్లి రఘునందన్ రెడ్డిని తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ చేయాలని కోరారు. 15 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికల బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి వై వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని సతీష్, గుజ్జ యుగంధర్, 15 వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వార్డులు గెలిపించి బహుమతిగా ఇవ్వండి..కొండంత అభివృద్ధి చేస్తా

**ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి**
**ఉదయం నుండి రాత్రి వరకు అలుపెరగని ప్రచారం**

**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ మున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికల్లో 35 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తనకు బహుమతిగా ఇస్తే మున్సిపాలిటీ లో లోకొండంత అభివృద్ధిని చేసి చూపిస్తానని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి కోదాడ పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 10 వార్డులో ఉదయం నుండి రాత్రి వరకు అలుపెరుగని ప్రచారం నిర్వహించారు. ప్రచారం చేసిన వార్డులలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కానీ ఎమ్మెల్యేగా నేను గాని ఉట్టి మాటలు చెప్పమని, అభివృద్ధి అంటే మాకు దాహం ఆకలితో సమానమని అన్నారు. ఎన్నికలయ్యాక రెండు సంవత్సరాల్లోనే కోదాడ పట్టణాభివృద్ధికి వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చానని ఇప్పటికి అ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. అంతకుముందు శ్రీరంగపురం లోని ఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే



వేనేపల్లి చందర్రావు,పిసిసి డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచులు ఎర్నేని వెంకట రత్నం బాబు, పారా సీతయ్య, మహబూబ్ జానీ,ఎంఏ జబ్బార్, బషీర్ ,పార్టీ అభ్యర్థులు, సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యశాస్త్రంలో నైపుణ్యాన్ని నిరూపించిన యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బృందం

**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** భారీ గర్భాశయఫైబ్రాయిడ్‌తో బాధపడుతున్న 29 ఏళ్ల యువతికి అధునాతనల్యాప్రో స్కోపిక్ మయోమెక్టమీ (మోర్సెలేషన్‌తో)శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి,గర్భాశయాన్ని పూర్తిగా సంరక్షించారు యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య బృందం.గత మూడు నెలలుగా తీవ్రమైన పొత్తికడుపు నొప్పి, అధిక మాసిక రక్తస్రావంతో బాధపడుతున్న మహిళ ను పరీక్షించిన వైద్యులు, అల్ట్రాసౌండ్, ఎంఆర్ఐ పరీక్షల ద్వారా సుమారు 20-20 సెం.మీ. పరిమాణంలో ఉన్న భారీ సబ్సీరోసల్ ఫైబ్రాయిడ్‌తో పాటు అనేక ఇన్ట్రామ్యూరల్ ఫైబ్రాయిడ్లు ఉన్నట్లు గుర్తించారు. రోగి వయస్సు, భవిష్యత్ ప్రజనన అవసరాలను దృష్టిలో ఉంచుకుని గర్భాశయాన్ని కాపాడే విధంగా శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు.జనరల్ అనస్థీషియా కింద నిర్వహించిన ల్యాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలో భారీ ఫైబ్రాయిడ్‌తో పాటు ఇతర ఫైబ్రాయిడ్లను తక్కువ రక్తస్రావంతో సురక్షితంగా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం ఎలాంటి ప్రధాన సంక్లిష్టతలు లేకుండా రోగి వేగంగా కోలుకుని ఆరోగ్యంగా డిశ్చార్జ్ అయ్యారు.ఈసంద ర్భంగా డా. జ్యోతి ఎం.వి., కన్సల్టెంట్ ప్రసూతి, స్త్రీల వైద్య నిపుణులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో




మాట్లాడుతూ, ఆధునిక ల్యాప్రోస్కోపిక్ విధానాల వల్ల ఇప్పుడు యువ మహిళలలోభారీ ఫైబ్రాయిడ్లను గర్భాశయాన్ని సంరక్షిస్తూ సురక్షితంగా తొలగించడంసాధ్యమవుతోందని తెలిపారు.యశోదా హాస్పిటల్స్ యాజమాన్యం స్పందిస్తూ, ఆధునిక ఆపరేషన్ థియేటర్లు, అనుభవజ్ఞులైన వైద్యులు, నిపుణులైన క్రిటికల్ కేర్ బృందాల సమన్వయంతో మహిళల ఆరోగ్యానికి సంబంధించిన క్లిష్టమైన కేసులనుసైతంసమర్థవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కట్టంగూర్, మేజర్ న్యూస్ః** తెలంగాణ ఉద్యమ నాయకుడు, కట్టంగూరు మండలానికి చెందిన పోగుల నరసింహ గౌడ్ మరోసారి తన సేవా మనసును చాటుకున్నారు. ఇటీవల కట్టంగూరు గ్రామానికి చెందిన కారింగు శ్రీకాంత్ గౌడ్ ప్రమాదంలో మృతి చెందగా, ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన నరసింహ గౌడ్ , వారి బాధను పంచుకుంటూ ధైర్యం చెప్పారు. కష్ట సమయంలో ఆదుకోవడమే నిజమైన నాయకత్వమని నిరూపించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కట్టంగూరు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు, వార్డ్ మెంబర్లు సమరస్యంగా పాల్గొని, రాజకీయాలకు అతీతంగా మానవత్వాన్ని చాటుకున్నారు. అందరూ కలసి కుటుంబానికి అండగా నిలవడం గ్రామంలో ఐక్యతకు మంచి ఉదాహరణగా నిలిచింది.ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తాయని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.



# ఒకటో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా :కాంగ్రెస్ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపాలిటీ లోని ఒకటో వార్డులో తనను గెలిపించినట్లయితే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ, సర్వతో ముఖాముఖాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న అన్నారు. ఆదివారం ఒకటో వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తూ, ప్రతి ఒక్క ఓటర్ ను కలుస్తూ కాంగ్రెస్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. రాజకీయం అంటే అధికారం కాదని, అంకితభావంతో కూడిన సేవా అని పేర్కొన్నారు. మెరుగైన మౌలిక వసతుల కల్పనతో పాటు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లు వీధి దీపాల ఏర్పాటు, త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా తనకు యువత, మహిళలు, వృద్ధుల నుండి స్పందన లభిస్తుందని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా పాలన అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, తాను గెలిచిన తర్వాత చేయనున్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలను ఓటర్లకు తెలియజేస్తూ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నారు. వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తున్నారు. తనను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పార్టీ పరంగా కాకుండా, వ్యక్తిగతంగా కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వివాద రహితుడు పల్లెర్ల వెంకన్న గెలుపు తథ్యమని పలువురు విశ్లేషకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# ఆత్మ విశ్వాసంతో పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం కావాలి

**హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్**



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో తమ స్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. తాను నిర్వర్తిస్తున్న కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని యువత, తన మిత్రబృందం సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఆదివారం మిర్యాల గూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో తెలంగాణ హైకోర్టు న్యాయవాది ఊర్మిళ రాణి పాత్రో ఆర్థిక సహకారంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ తో కలిసి ఆయన నిర్వహించారు. అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు ఆసన్నమవుతున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలని కోరారు. విద్యార్థులంతా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను చదువుకోవాలని సూచించారు. నిరంతర ప్రక్రియగా తరగతిలో నేర్చుకున్న అంశాలపై పునశ్చరణ చేపట్టాలని కోరారు. సంబంధిత విషయానికి సంబంధించిన ఉపాధ్యాయుల మార్గదర్శనం తీసుకొని పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా మోడల్ ప్రశ్న పత్రాలను పునఃశ్చరణ చేసుకోవాలని కోరారు. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన సూక్తిని విద్యార్థులంతా ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని హమీద్ షేక్ తెలిపారు. ఈ ఏడాది ఎస్ఎస్సీ పబ్లిక్ పరీక్షల్లో 10/10 గ్రేడ్ సాధించిన ప్రతి లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థికి తమ సంస్థ ద్వారా రూ.2000 నగదు పారితోషికం, మెమెంటో, పతకం అందజేయనున్నట్టు హమీద్ షేక్ వెల్లడించారు.

# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయం చైర్మన్ కొల్లూరి రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఆలయ అర్చకులు వేద మం త్రాలతో ఎమ్మెల్యే ని ఆశీర్వదించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ భువనగిరి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొంది రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగింది నియోజవర్గ ప్రజల కోసం ముఖ్యమంత్రి తో హెచ్ఎండిఏ నిధులు 57 కోట్ల రూపాయల మంజూరు చేయించి గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది పచ్చల కట్ట సోమేశ్వర ఆలయం వచ్చే భక్తులకు మెయిన్ రోడ్డు నుండి ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం వెడల్పు కార్యక్రమం చేపట్టడం జరిగింది ఆలయ పరిసర ప్రాంతంలో కూడా ఆలయం చుట్టూ సీసీ రోడ్డు వీధిలైట్లు భక్తులకు మౌలిక వసతులు కల్పించడం జరిగింది ముఖ్యంగా ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణ ప్రజలు 35 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరుకుంటున్నాము స్థానికంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఉండడంతో భువనగిరి పట్టణ 35 వార్డులలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది ఒకవైపు సంక్షేమం మరొకవైపు అభివృద్ధి చేసుకుంటూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటింటి గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రవేట్ ఆసుపత్రిలో పేద ప్రజలకు 10 లక్షల రూపాయలతో వైద్యం అందించే కార్యక్రమం రైతులకు రుణమాఫీ సన్న వడ్లకు



500 రూపాయల బోనస్ రైతు భరోసా పథకం అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడం జరుగుతుంది పట్టణ ప్రజలకు మంచినీళ్లు వీధిలైట్లు సీసీ రోడ్లు మురికి కాలువల నిర్మాణం ఎప్పుడు లేని విధంగా ఎన్ని అభివృద్ధి కార్యక్ర మాలు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మీ ఆశీర్వాదం ఉండా లని భువనగిరి పట్టణ ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి టి సి సి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్ మాజీ కౌన్సిలర్ పడగల రేణుకా ప్రదీప్ గుర్రాల శ్రీను సాయి ఆలయ ప్రధాన అర్చకులు కప్ప గంతుల నాగరాజు శర్మ పుట్టపాక భీష్మ ఆలయ మాజీ చైర్మన్ దేవరకొండ నరసింహా చారి భువనగిరి నియోజకవర్గం ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మద్యం దుకాణాల మూసివేత

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః**జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హనుమంతరావు ఆదేశాల మేరకుఎన్నికల నిర్వహణ సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించుటకు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహిం చుటకు, యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో మద్యం దుకాణాల మూసివేతకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయబడినదని 9.02.2026 సాయంత్రం 05:00 గంటల నుండి 11.02.2026 నాడు పోలింగ్ పూర్తి అయ్యే వరకు భువనగిరి, పోచంపల్లి, చౌటుప్పల్, ఆలేరు, యాదగిరిగుట్ట మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు మూసివే యబడును. అదేవిధంగా తేది: 13.02.2026 ఎన్నికల ఫలితాల నాడు ఎన్ని కల కౌంటింగ్ పూర్తి అయ్యే వరకు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని మద్యం షాపులు, బార్‌లు, రెస్టారెంట్లు మరియు కల్లు దుకాణాలు, కల్లు డిపో పూర్తిగా మూసివేయబడును. ఈ కాలవ్యవధిలో మద్యం షాపులు, బార్‌లు & రెస్టారెంట్లు, కల్లు దుకాణాలు మరియు కల్లు డిపోలు పూర్తిగా మూసివేయవలసి ఉంటుంది. జిల్లా ఎక్సైజ్ అధికారి శ్రీ ఎం. విష్ణుమూర్తి ఆదేశాల ప్రకారం, పై నిబంధనలను అతిక్రమించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## కాంగ్రెస్ పార్టీ నుండి ఏడుగురు రెబల్ అభ్యర్థుల సస్పెండ్

**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ప్రకటించిన అభ్యర్థు లకు వ్యతిరేకంగా రెబల్ గా పోటీ చేసిన ఏడుగురిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ఆదివారం జిల్లా పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెండ్ అయిన వారిలో డాక్టర్ అనంతరపు బ్రహ్మం, జూకూరి విజయ అంజయ్య, కర్రి సుబ్బారావు, భూక్య సైదులు,గంధం బాలేంద్ర పాండు, పంది బోటి స్వప్న వెంకటేష్, సయ్యద్ తబుసం బాబా లు ఉన్నారు.

## సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఓర్సు పెంటయ్య ఏకగ్రీవ ఎన్నిక



కనగల్, మేజర్ న్యూస్ః కనగల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్య క్షుడిగాకుర్రంపల్లి గ్రామ సర్పంచ్ ఓర్సు పెంటయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ధర్వేశి పురం స్టేజి వద్ద గల ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల సర్పం చ్ల సమావేశంలో పెంటయ్యను ఫోరంఅధ్యక్షుడిగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా సర్పం చులు పెంటయ్యను శాలువాతో సత్కరించారు. అనంతరం ఫోరం అధ్యక్షుడు పెంటయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్య తలను చక్కగా నిర్వహిస్తానని.. సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ బిక్షం యాదవ్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



కనగల్, మేజర్ న్యూస్ః మండల కేంద్రం కనగల్ గ్రామంలో శనివారం రాత్రి నారగోని లచ్చయ్య ( 70)గుండెపోటుతో మటన్ మరణం చెందారు. మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ లచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్య క్రమంలో సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ , ఉపసర్పంచ్ మండల చంద్ర య్య, మాజీ సర్పంచ్ నర్సింగ్ సునీతకృష్ణయ్య గౌడ్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## 8 వ వార్డులో జోరుగా బిజెపి ప్రచారం

### నాయకునిగా కాదుద.. సేవకునిగా పని చేస్తా



**చండూర్, మేజర్ న్యూస్ః** మున్సిపాలిటీ ఎనిమిదవ వ వార్డులో మహిళలతో బిజెపి పార్టీ శ్రేణులతో వారి అభిమానులతో జోరు ఆదివారం రోజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వార్డులో గడప గడపకు తిరుగుతూ ప్రచాదరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు ప్రజలు బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో బోడ అంజనేయులు ని గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. బిజెపి పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందు తుందని అన్నారు. వార్డుఅభివృద్ధికి సేవకునిగా పనిచేస్తానని తెలిపారు. మును గోడు ఇన్చార్జి గంగిడి మనోహర్ రెడ్డి సహకారంతో వార్డుని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అత్యధిక మెజారిటీతో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## ఐదో రోజుకు చేరిన ఎన్ఎస్ఎస్ శిబిరం




**కనగల్, మేజర్ న్యూస్ః** నల్లగొండ ఎన్జీ కళాశాల ఆధ్వర్యంలో కనగల్ గ్రామం లో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ఆదివారం తో ఐదో రోజు చేరింది ఇందులో భాగంగా విద్యార్థి వాలంటీర్లు కనగల్ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో ఆఫీస్, వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రమదానం నిర్వహించారు అనంతరం తొలగించి పరిసరాలను పరిశుభ్రత పరిచారు కనగల గ్రామం చెందిన అంగరాజు నవీన్ కుమార్, జర్నలిస్టు రా యల సునీల్ కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు భోజన వసతులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ సర్పంచ్ మురళీధర్ గౌడ్ , గ్రామ కార్యదర్శి వీరబాబు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అనిల్ కుమార్, మల్లేష్, ఉప సర్పంచ్ చంద్రయ్య, జిపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు



**వలిగొండ, మేజర్ న్యూస్ః**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఆయన ఉన్నత పదవులను ఆశించాలని కోరారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు వాటి అనంతరెడ్డి మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్ మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కుంభం సాగర్ రెడ్డి నాయకులు బత్తిని లింగయ్య తుమ్మల యుగంధర్ రెడ్డి బత్తిని సహదేవ్ బోళ్ల శ్రీనివాస్ కాసుల వెంకన్న గౌడ్ చెరుకు శివయ్య గౌడ్ చిట్టెడి జనార్ధన్ రెడ్డి చిలుగురి సత్తిరెడ్డి బద్దం సంజీవరెడ్డి కొండూరు సాయి జంగారెడ్డి మైసొల్ల యాదగిరి నరేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మృతుడు బాలాజీ కుటుంబానికి న్యాయం చేయాలి



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** వెంకేపల్లి తండాకు చెందిన జటావత్ బాలాజీ తన భార్య రజిత జటావత్ హాథిరాంతో అక్రమ సంబంధం కొనసాగించడంతో మనస్థాపానికి గురై మూడు రోజుల క్రింద ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం పాఠకులకు విధితమే. ఆ తండాకు చెందిన ప్రజలు మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు రోడ్డు బైఠాయించి ధర్నా నిర్వహించారు. నిందితులపై కఠిన చర్యలు తీసు కోవాలంటూ వారు నినాదాలు చేశారు. పోలీసులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారు ఆవేదన చెందారు. నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి బాలాజీ కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించండిః చెరుపల్లి

**చిట్యాల,మేజర్ న్యూస్ః** మున్సిపాలిటీలకు జరుగుతున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను సిపిఎం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. ఆది వారం నాడు మేకల లింగయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ అభ్యర్థులు గెలిస్తే నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సేవాభావంతో పనిచేస్తారని సిపిఎం కు వచ్చిన పార్లమెంటరీ పదవులను చట్టసభల్లో చట్టాలు తీసుకురావడానికి చట్టాల్లో ఉన్నటువంటి లొసుగులను సవరించడానికి ప్రతిపక్ష పాత్ర పోషించడానికి ఉపయోగపడతాయని అన్నారు .అదేవిధంగా స్థానిక సంస్థల్లో గెలిచిన అభ్య ర్థులు మున్సిపాలిటీలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు, డంపింగ్ యార్డ్ వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ పరమైన ఆరోగ్య కేం ద్రాలు అంగన్వాడి, పాఠశాలలు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో పేరుకు పోయినటువంటి సమస్యలపరిష్కారం కోసం, పెరిగిన ఇంటి పన్నులు పెండింగ్ బకాయిల వడ్డీలు కట్టలేక ఇబ్బంది పడుతున్నటువంటి సమస్యల పై ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడం కోసం ఈ పదవులను ఉపయోగించడానికి అవకా శం ఇవ్వాలని ప్రజలను కోరారు. అదేవిధంగా దేశంలో బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రమాదం పెరిగిందని పట్టణ ప్రాంతాలకే పరిమితమైనటువంటి వీరి మతోన్మాద ఆగడాలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడానికి ఈ పదవులను ఉపయోగిం చుకోవాలని కుట్రలు చేస్తున్నారని అమెరికా చెప్పు చేతుల్లో భారతదేశ సార్వ భౌమాధికారాన్ని తాకట్టు పెట్టే విధంగా ఈ మధ్యన జరిగిన స్వేచ్ఛ వాణిజ్య



ఒప్పందం వల్ల మన భారతదేశానికి ముఖ్యంగా వ్యవసాయ రంగం తీవ్ర ప్రమా దంలో పడే పరిస్థితి వచ్చిందని దీనికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 9 ,10 తేదీల్లో జరిగే నిరసన కార్యక్రమాల్లో మరియు 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని అమెరికా యొక్క ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ దాని చెప్పు చేతుల్లో నడుస్తున్నటువంటి మతోన్మాద బీజేపీ విధానాలను ఎండగట్టాలని ప్రజలందరూ పెద్ద ఎత్తున సిపిఎం ఇతర ప్రజా సంఘాలు చేస్తున్నటువంటి పోరాటాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు అభ్యర్థి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీనివాస్, పామనగుళ్ల అచాలు, శీలా రాజయ్య, లడే రాములు, చిరబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ వారిచే ఉచిత హెల్త్ క్యాంపు



తుంగతుర్తి మేజర్ న్యూస్: యశోద హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో తుంగతుర్తి లోని పెన్షనర్స్ భవనములో ఉన్నత మెగా హెల్త్ క్యాంపు ని మంగళవారం నిర్వహించనున్నట్లు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు పాలవరపు సంతోష్ కుమార్ ప్రకటన ద్వారా తెలిపినారు. రక్త పరీక్ష ,డయాబెటిక్ పరీక్షలు ఉచితముగా చేయనున్నట్లు తెలిపినారు. జనరల్ ఫిజీషియన్ ఆర్థోపెడిక్, గుండె, స్త్రీల వైద్య నిపుణుల డాక్టర్లు వచ్చి ఉచిత పరీక్షలు చేస్తారని అన్నారు. మంగళ వారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ ఉచిత హెల్త్ క్యాంపు ని తుంగతుర్తి మండల కేంద్రం మరియు పరిసర గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోగలరని కోరినారు. ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి, కార్యదర్శి పులుసు వెంకన్న గౌడ్, సహాయ కార్యదర్శి గిరి, పులుసు వెంకటనారాయణ గౌడ్, ఓరుగంటి శ్రీనివాస్, గుజ్జా భాస్కర్ , పప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన రామచంద్రరావు



**కోదాడ, మేజర్ న్యూస్ః** దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, ఇది పోలీసుల అతి ప్రవర్తన వల్లే జరిగిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అన్నారు. ఆదివారం కోదాడలో రాజేష్ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాజేష్ను అక్రమంగా నిర్బంధించి, కోర్టులో హాజరుపరచకుండా నాలుగు రోజుల పాటు చిత్రహింసలకు గురిచేశారని ఆరోపించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని చెప్పుకునే ప్రభుత్వం, దళితులపై జరుగుతున్న ఇలాంటి దాడులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై హ్యూమన్ రైట్స్ కమిషన్ మరియు ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేసి, సమగ్ర విచారణ జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుం బానికి ప్రభుత్వం భారీ పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమా వేశంలో వారి వెంట మాజీ ఎమ్మెల్యేలు సంకినేని వెంకటేశ్వరరావు, శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, జుట్టు కొండా సత్యనారా యణ,కొప్పుల నరసింహారెడ్డి, మురళీధర్ రెడ్డి, వంగవీటి శ్రీనివాస్,బండారు కవిత రెడ్డి, అంజి యాదవ్, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల వెంకట రామయ్య,నూనె సులోచన, యదా రమేష్, యశ్వంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పత్రికలు సమాజానికి దిక్సూచి కావాలి

## - సర్పంచి బొల్లెపల్లి రామనాథం

ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను సన్మానిస్తున్న సర్పంచ్



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః**పత్రికలు సమాజానికి దిక్సూచి కావాలని సర్పంచి బొల్లెపల్లి రామనాథం అన్నారు. ఆదివారం మండలంలోని కీతవారిగూడెం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండ సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎల్లావుల వెంకటేష్ యాదవ్ లకు పూల మాలలు, శాలువులతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికల పాత్ర ఎంతో కీలకమైందని, ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత పాత్రికే యులదేనని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్, హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెదమర్తి అంజి, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ యువజన నాయకులు కీత పరుశురాం, షేక్ సైదా హుస్సేన్, నర్సింగ్ వెంకన్న, నర్సింగ్ కాశయ్య, పోలంపల్లి సైదులు, గుండు వీరబాబు, దాసరి నాగేంద్రబాబు, షేక్ సలీం, చనగాని నరసింహపాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్ః**యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి అర్చకులు విశేష పూజలు జరిపారు. ఆదివారం శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో 108 కలశాలకు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. కలశాలలోని వివిధ ఫల రసాలు, పంచామృతాలు ఫల జలములు, శుద్ధ జలంతో శ్రీ స్వామి, అమ్మవార్లను అభిషేకించారు. అంత ముందు స్వామి వారి జన్మ నక్షత్రం కావడంతో భక్తులు ,స్థానికులు ఉదయాన్నే స్వామివారి గిరి ప్రదక్షిణ చేపట్టారు.ఈ వేడుకల్లో ఆలయ ఈవో భవాని శంకర్, ఏ ఈ ఓ రఘు, ప్రధాన ఆచార్యులు, వేద పండితులు ఆలయ అధికారులు పాల్గొన్నారు..అదేవిధంగాయాదగిరిగుట్ట అనుబంధ పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వాతి వేడుకలు యధావిధిగా నిర్వహించారు.

# అందుబాటులో ఉంటా.. అన్ని సమస్యలు పరిష్కరిస్తా



**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్అభ్యర్థి గా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట జ్యోతి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. తోట జ్యోతి శ్రీనివాస్ మద్దతుగా వెస్ట్ జోన్ వాకర్స్ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఈ ప్రచారంలో వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ సేవలు ప్రశంసనీయం.. సర్పంచ్ నరసింగ మురళీధర్ గౌడ్

**కనగల్, మేజర్ న్యూస్ః** ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు ప్రశంసనీయమని కనగల్ సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం నల్లగొండ ఎన్జీ కళాశాల విద్యార్థుల చేసిన సేవలు గ్రామంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల సమా వేశం ద్వారా గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలు పరిసరాలు పరిశుభ్రతను ఎంతో కృషితో శుభ్రపరిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హై స్కూ లు ప్రైమరీ స్కూలు గ్రంథాలయం వద్ద వాలంటీర్లు శ్రమదానం నిర్వహించారు.

# ఓటు హక్కు మన ఆయుధం

**బొమ్మలరామారం,మేజర్న్యూస్** :రామలింగంపల్లిగ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కి జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా రెండవ వారం సంఘ సభ్యుడు తాడం మహేష్ ఆధ్వర్యంలో జరి గింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సల్ల బిక్షపతి పాల్గొని మాటా డుతూ ధనికుడు పేద అనే తేడా లేకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించిన వారిలో అంబేద్కర్ ముఖ్యపాత్ర వహించారు. ఈ ఓటు హక్కుతోనే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం కల్పించారన్నారు ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సుంచు నరసింహ, గ్యార బాబు, తాడం గణేష్, సల్ల పరమేష్, సుంచు భూపాల్, తూముకుంట రాంచందర్, గ్యార మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంభావన సంఘం భవన శంకుస్థాపన



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** పరెడ్డిగూడెం గ్రామపంచాయతీ లో మహిళా సమభావన సంఘం యొక్క భవనం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి గ్రామ సర్పంచ్ కేతపల్లి నరసయ్య కొండాయిగూడెం గ్రామ సర్పంచ్ మంగమ్మ కోటిరెడ్డి గార కుంటతండా అరుణ రమేష్ కల్మలచెరువు మాజీ సర్పంచ్ మూలగుండ్ల సీతారామరెడ్డి విజయ ఉప సర్పంచ్ మేకల మల్లారెడ్డి , గ్రామ కార్యదర్శి రేణుక మరియు గ్రామ వార్డు మెంబర్లు కొండయ్య గూడెం సర్పంచ్ కోటిరెడ్డి మంగమ్మ , గార కుంట తండ సర్పంచ్ అరుణ రమేష్ కల్మలచెరువు మాజీ సర్పంచ్ విజయ సీతారాం రెడ్డి .గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘం సభ్యురాళ్లు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రితిక హాస్పిటల్ ఆధ్వర్యంలో కొంపల్లిలో కబడ్డీ పోటీలు

**మునుగోడు,మేజర్ న్యూస్:**మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని కొంపెల్లి గ్రామంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు క్రిత్తిక హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మొగుదాల నరసింహ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15, 16వ తేదీలలో ఫ్లడ్ లైట్ల వెలుతురులో సాయంత్రం 6 నుంచి 12 గంటల వరకు కొంపెల్లి గ్రామ శివాలయం వద్ద నిర్వహించబడునన్నారు.పోటీలలో పాల్గొనే జట్లు ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు.ఈ నెల 14 న శనివారం క్రీడా జట్లను డ్రా తీయబడునన్నారు.పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 30000 వేలు,ద్వితీయ బహుమతి 15000 వేలు ,తృతీయ బహుమతి 7500 వేలు అందజేస్తామని పేర్కొన్నారు.బహుమతుల ప్రధానం ఈ నెల 18 రాత్రి 9 గంటలకు వేదిక శివాలయం వద్ద ఉంటుందన్నారు. నియోజకవర్గ స్థాయి లో నిర్వహించే కబడ్డీ పోటీలు పాల్గొనదలచిన టీములు కృతిక హాస్పిటల్ మార్కె



టింగ్‌మేనేజర్ మోగుదాల శంభుఆధ్వర్యంలో 9912770884, 9652119317, 8096961996, 8008953515, 9542235231, 9347426271,6301346261 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరనీ తెలిపారు.

## బానోత్ నరేష్ నాయక్ ను పరామర్శించిన బొక్క జైపాల్ రెడ్డి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దపలుకు తండా గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు బానోత్ నరేష్ భార్య చిన్న పలుగు తండా 5వ వార్డు సభ్యులు బానోత్ రోజా అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే మండల మాజీ రైతు బంధు సమితి కోఆరి్డనేటర్ బొక్క జైపాల్ రెడ్డిమృతురాలి నివాసానికి చేరుకునిమృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోత్ బుచ్చాలు నాయక్ జక్కినగేష్ బద్ధం శేఖర్ రెడ్డి,కొంతం భాస్కర్ గౌడ్. బానోత్ నరేందర్ నాయక్,సంతోష్ నాయక్ స్వామి నాయక్, మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న ప్రచారం



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపాలిటీలోని 1 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం అధ్యక్షుడు గుమిడేల్లి పరశురాములు రూ 100 ల బాండ్ పేపర్ పై తన మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టో (హామీలు) ప్రకటించి జిరాక్స్ పత్రాలను ఇంటింటికి తిరిగి పంచుతూ వినూత్న ప్రచారం నిర్వహిస్తున్నారు. తనకు ఒక్క సారి అవకాశం కల్పించి కౌన్సిలర్ గా గెలిపిస్తే 5 సంవత్సరాల కాల పరిమితిలో తనకు వచ్చే జీతభత్యాన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ ,బ్యాగులు,పెన్నులు, మౌలిక వసతుల కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.గడిచిన రెండున్నర సంవత్సరాల తర్వాత ప్రజాభిప్రాయ సేకరణ మేరకు తన సేవ నచ్చకపోతే కౌన్సిలర్ పదవికి రాజీనామాచేస్తానని రెఫరండం ప్రకటించారు. ఈనెల11న జరిగే ఎన్నికల్లో ఎయిర్ కండిషన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్



**రామన్నపేట, మేజర్ న్యూస్:** పదవ తరగతి విద్యార్థుల్లో ఉన్న పరీక్షల భయాన్ని పోగొట్టి పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటి సభ్యురాలు మేడబోయిన మమత,మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు.స్థానిక శ్రీహిందు కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించగా మండల వ్యాప్తంగా 210 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలకు గ్రామీణ విద్యార్థులు భయంతో కాకుండా ధైర్యంగా రాయాడానికి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు.ఇప్పటిదాకా చదివినది పునఃచరణ చేసుకోవాలని, విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా బాగా చదవాలని అన్నారు.కార్యక్రమంలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షులు నీలం శేఖర్, మండల నాయకులు మేడి మధుబాబు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మండల నాయకులు పిట్టల నవీన్ కుమార్, సృజన,బోలుగుల శివమణి, శివరాత్రి మణికంఠ, శివరాత్రి విగ్నేష్ పాల్గొన్నారు.

## అధ్యక్షుడిగా అజయ్ నాయక్



గరిడేపల్లి, మేజర్ న్యూస్ః గరిడేపల్లి ఏపీఎంగా పనిచేస్తున్న ధరావత్ అజయ్ నాయక్ ను ఏపీఎంల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సూర్యాపేటలో జరిగిన జిల్లా కార్యవర్గ సంఘం సభ్యులు అందరూ కలిసి ఆయన్ను ఈ పదవి కి ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అజయ్ నాయక్ మాట్లాడుతూ ఏపీఎంల సమస్యల పరిష్కా రానికి వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాడుతానని యూనియన్ సభ్యులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తారని ప్రతి ఉద్యోగికి సంఘం అండగా ఉంటుందని సంఘం ఏకతాటిపై అందరి అభిప్రాయాలతో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు

## 24 వ వార్డులో అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా



**కోదాడ, మేజర్ న్యూస్ః** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 24 వ వార్డులో అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చలపాటి శివ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వార్డులో మాజీ సర్పంచ్ 31 వ వార్డు కౌన్సిలర్ ఎర్నేని కుసుమ బాబు శివకుమాద్దతుగా ప్రచారం నిర్వహించారు. యువకుడు వ్యాపారవేత్త శివ ను గెలిపిస్తే వార్డు అభివృద్ధి జరుగుతుందని కుసుమ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబటి కర్ర శ్రీనివాస్, కందరబోయిన వీరస్వామి, వేలాద్రి, మైస రమేష్ అంబటికరా మైస రమేష్ అంబటి కర్ర వెంకటేష్ ఉపేందర్ పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామినీ ఆదివారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంజన్న క్షేత్రానికి విచ్చేసిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డికి ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి వేదమంత్రాల మధ్య ఆశీర్వచనం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. భక్తులతో కలిసి కొంతసేపు ఆలయ ప్రాంగణంలో గడిపారు.ఐ

## కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ మున్సిపాలిటీలోని 4వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాచకొండ జ్యోతి శ్రీనివాస్, 11వ వార్డు అభ్యర్థి సయ్యద్ బాబా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గడప గడప తిరుగుతూ ప్రచారం నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మైలార్ గూడెం సర్పంచ్ మా రెడ్డి కొండల్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చిట్యాల, మేజర్ న్యూసః** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కమ్మంపాటి సతీష్ , టిడిపి నాయకులు అర్రూరి సత్తయ్య , వంగూరి నవీన్ తమ తమ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాసు ,వనమా వెంకటేశ్వర్లు, మారగోని ఆంజనేయులు, పాటి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని చిట్యాల మున్సిపాలిటీ



**చిట్యాల,మేజర్ న్యూసః** గత ప్రభుత్వ హయాంలో చిట్యాల మున్సిపాలిటీలో ఏ విధమైన అభివృద్ధి జరగలేదని, ప్రజలు మౌలిక సదుపాయాల కోసం ఇబ్బందులు పడ్డారని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. మున్సిపాలిటీలోని ఆరవ వార్డు జెరిపోతుల సత్యనారాయణ గెలుపును కాంక్షిస్తూ ఆదివారం వార్డులో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రెయినేజీ, విద్యుత్ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని, ప్రజల సమస్యలే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని అన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజల ఆశీర్వాదంతో చిట్యాల మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి జెరిపోతుల సత్యనారాయణ, పోకల దేవదాసు, వనమా వెంకటేశ్వర్లు, మారగోని వెంకటేశ్వర్లు, సాగర్ రెడ్డి ,పెద్ది నరేందర్, గంజి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపల్ ఎన్నికలలో 5వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోకా రేణుక భిక్షంను, పదో వార్డు అభ్యర్థి నల్ల మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామ కృష్ణారెడ్డి కోరారు.. ఆదివారం బుజిలపురంలో నిర్వహించిన ర్యాలీ, ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం కోకా రేణుక బిక్షంను,నల్ల మధు ను గెలిపించాలన్నారు. రేణుక భర్త బిక్షం సేవాగుణం కలిగి ఉన్నారని, మోత్కూర్ తో పాటుగా వివిధ గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. సమస్యలపై అవగాహన ఉందని గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు బుశిపాక గణేష్ మాట్లాడుతూ కోకా రేణుక బిక్షంను,నల్ల మధు ను గెలిపించినట్లయితే వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు, ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి శూన్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన చుక్క సైదులు రామకృష్ణారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎన్నికల ఇన్ ఛార్జ్ నేవూరి ధర్మేందర్ రెడ్డి, నాయకులు సిహెచ్‌రఘుపతి, పద్మా రెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

# బుట్ట గుర్తుకు ఓటు వేయాలి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** మున్సిపల్ ఎన్నికల్లో బుట్ట గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థి ఎల్గూరి ఇంద్ర వీరయ్య కోరారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గడపగడపకు ప్రచారాన్ని విస్తృతం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వార్డు లో ఎలాంటి సమస్యలున్న వాటికి శాశ్వత పరిష్కారం చూపుతానని అన్నారు. ప్రతి వార్డులో మహిళలు యువత నుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. 11వ వార్డు ప్రజలు పండ్ల బుట్ట గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎలగబోయిన మధు, వార్డు ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని ఓడించడమే లక్ష్యం: చెరుపల్లి సీతారాములు



**చిట్యాల, మేజర్ న్యూస్ః** మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఎక్కడ పోటీ చేస్తే అక్కడ ఓడించడమే లక్ష్యంగా సీపీఎం పనిచేస్తుందని ఆ పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాల లో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ గ్రామీణ ప్రాంతాల్లో పట్టు సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోందని, ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ పార్టీ నాయకులు రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తూ ప్రజల మధ్యన చిచ్చుపెట్టే ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. నిరంతరం ప్రజా ఉద్యమాలకు, ప్రజా సమస్యల పరిష్కారానికి సేవా భావంతో పనిచేసే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్, కార్పొరేషన్ పాలకవర్గాల్లో కమ్యూనిస్టులు గెలిస్తేనే అవినీతికి అడ్డుకట్ట పడుతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కమ్యూనిస్టులను ఆదరించాలని చెరుపల్లి ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో చిట్యాల మున్సిపల్ 1వ వార్డు అభ్యర్థి జిట్ట నగేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, సీనియర్ నాయకులు శీల రాజయ్య, పానుగుల అచ్చాలు, ఆరూరి శ్రీనివాస్, లడే రాములు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్న హస్తం గుర్తుతోనే అభివృద్ధి



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** అధికారంలో ఉన్న హస్తం గుర్తుతోనే వార్డులో అభివృద్ధి చెందుతాయని 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భూక్యా కౌసల్య అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం 13వ వార్డుల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన 50 మందిని కాంగ్రెస్ జిల్లా నాయకులు కస్పరాజ్ రమేష్, కౌన్సిలర్ అభ్యర్థి భూక్యా కౌసల్య, భూక్యా మహేష్ ఆధ్వర్యంలో వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.ప్రజల ఆశీస్సులతో సేవ చేయటానికి ఒక మార్గం లభిస్తుందని ఆశతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని నన్ను ప్రతి ఒక్కరు ఆశీర్వదించి మీ పవిత్రమైన ఓట్లను హస్తం గుర్తుపై వేసి నన్ను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బుచ్చి రాములు, అశోక్, బలెంల ఉప్పలయ్య, విజయ్, రవి, సతీష్, బాబు, కౌసల్య, జ్యోతి, ధనమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తాను



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః** కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను నన్ను ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డును అభివృద్ధి చేసి చూపిస్తానని 14 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పంతంగి దశరథ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం వార్డులో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నూతనంగా రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వార్డు లో మంచినీటి సౌకర్యం మెరుగుపడే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నన్ను వార్డు కౌన్సిలర్ గా గెలి పిస్తే 14వ వార్డును దత్తత తీసుకొని వార్డులో ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతారని అన్నారని అన్నారు. 14వ వార్డును ఉత్తమ వార్డుగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే కుంభంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గోలి పింగల్ రెడ్డి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** భువనగిరి ఎమ్మెల్యే కుమ్మం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,మన్నె బాలరాజ్,మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి,మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,తదితరులు పాల్గొన్నారు.

# శివనేనిగూడెంలో మౌలిక వసతులు కల్పిస్తాం:ఎమ్మెల్యే వేముల వీరేశం




**చిట్యాల, మేజర్ న్యూస్ః**చిట్యాల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 1 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీపీఐఎం అభ్యర్థి జిట్టా నాగేశ విజయానికి మద్దతుగా ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను దశల వారీగా పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి, ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తామని తెలిపారు.డంపింగ్ యార్డును వేరే ప్రాంతానికి తరలించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని అన్నారు. అలాగే అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులను చేపట్టి, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థి జిట్ట నగేష్ ,నర్రా మోహన్ రెడ్డి, బొబ్బలి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ప్రత్యేక పూజలు



**బీబీనగర్,మేజర్ న్యూస్:** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల నవనీత శ్యామ్ గౌడ్ దంపతులు యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్ని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అన్నదానం



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండలంలోని కొండూరు గ్రామంలో హజ్రత్ సయ్యద్ సలీం సలార్జంగ్ బాబా ఖాద్రీ ఉరుసు సందర్భంగా కెవిఆర్ హెల్పింగ్ హాండ్స్ బ్రదర్స్ కోడాలా వెంకట్ రెడ్డి, కోడాలా అల్వాల్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులతో కె.వి.ఆర్ బ్రదర్స్ ప్రత్యేక పూజలు చేశారు. కొన్ని సంవత్సరాలుగా కోడాలా బ్రదర్స్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. అనంతరం యూత్ నాయకులు వెంకట్ రెడ్డిని అల్వాల్ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సీతారాం నాయక్, ఫాక్స్ డైరెక్టర్ కొండల్ గౌడ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# చేరాల లహరి కిరణ్‌లను గెలిపించండి



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 10వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి చేరాల లహరి కిరణ్ కుమార్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారము వారు మున్సిపల్ కేంద్రంలోని పదవ వార్డులో ఇంటింటికి తిరుగుతూ చేరాలా లహరి కిరణలను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోని అన్నారు. గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాయి అంటే అది కేవలం కేసీఆర్ తోనే అని అన్నారు .కాంగ్రెస్ చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. పదవ వార్డు అభ్యర్థి చేరాల లహరి కిరణ్ లను ఆదరించి గెలిపించాలని కోరారు.అనంతరం అభ్యర్థి చేరాలహరి కిరణ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పోచంపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేసిన ఘనత అయన కే దక్కుతుందని అన్నారు. తనను పదో వార్డ్ నుండి గెలిపిస్తే ప్రతి ఆడపడుచు పెళ్లిళ్లకు తన సొంత ఖర్చుతో రూ.10,116 లు ఇస్తానని అన్నారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా మీ వెంట ఉంటానన్నారు.10 వ వార్డ్ 90 శాతం పనులు బిఆర్ఎస్ హయాంలో పూర్తయ్యాయని అన్నారు .తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ నంద్యాల దయాకర్ రెడ్డి , తుంగ బాలు మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి , సార సరస్వతి బాలయ్య గౌడ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ చిట్టిపోరు విజయలక్ష్మి శ్రీనివాస్ , సిలివేరు బాల నరసింహ గునిగంటి మల్లేష్ గౌడ్ , చేరాల నరసింహ, తంగేళ్ల దశరథ,కిష్టాజు ప్రభాకర్ చారి, కార్తీక్,వంగూరి సతీష్ ,బాలరాజు ,శేఖర్ , కుమార్, తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ ఆలయంలో భాను సప్తమి పూజలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్ద గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆదివారం మాఘమాసం భాను సప్తమి నీ పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు అమ్మవారికి విశేషాలు అలంకరణలో జరిపి నిజ అభిషేకాలను చేపట్టారు. ఖడ్గ నామావళి విధానంతో కుంకుమార్చనలు జరిపారు. అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. బానిసప్తమి రోజున అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు సుఖసంతోషాలు సిద్ధిస్తాయని అర్చకులు తెలిపారు. ఇదిలా ఉంటే భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ సిబ్బంది తగు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అర్చకులు నాగోజు మల్లా చారి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులను గెలిపించండి- సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు చెరుపల్లిసీతారాములు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆర్ఎస్, సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ మాజీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు కోరారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో 7,8 వార్డుల్లో సిపిఎం, బిఆర్ఎస్ కలిపి విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సుందరయ్య కాలనీ ఆనాడు కమ్యూనిస్టు పార్టీ మొదటి సర్పంచిగా ఉన్నప్పుడు సుందరయ్య కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందని, సుందరయ్య కాలనీ ఆనాడు సర్పంచి హయాంలోనే అభివృద్ధి జరిగిందే తప్ప ఇప్పటివరకు అధికారులు గానీ, నాయకులు గానీ సుందరయ్య కాలనీ వైపు చూసినటువంటి పరిస్థితి ఎప్పుడు కూడా కనపడలేదన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నా కమ్యూనిస్టు పార్టీ నాయకులను గెలిపించాలని కోరారు. ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించి ప్రజల సంక్షేమానికై పాటుపడే బిఆర్ఎస్, సిపిఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ ఇంచార్జ్ నేవూరి ధర్మేందర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కూరపాటి రమేష్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, సిపిఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివ స్వాములు శ్రీశైలం కు పాదయాత్ర ప్రారంభం



గుర్రంపోడ్, మేజర్ న్యూస్:మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గుర్రంపోడ్ మండలం చామ్లేడ్ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామంలోని పురాతన శ్రీశ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి శ్రీశైలం వరకు శివస్వాములు ఆదివారం పాదయాత్రగా బయలుదేరారు. శివ దీక్షా పరులు ఇరుముడి (జ్యోతిర్ముడి) ధరించి, కాలినడకన మల్లన్న దర్శనానికి కదిలారు. శ్రీశ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శివస్వాములు ఉదయాన్నే స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు కొప్పోజు నాగరాజు గురుస్వాముల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం గురుస్వామి సన్మానించారు.ఈ సందర్భంగా చామలేడు పురవీధుల్లో స్వాముల ఊరేగింపు నిర్వహించగా, గ్రామమంతా "ఓం నమః శివాయ" అనే నామస్మరణతో మార్మోగింది. మహాశివరాత్రి నాటికి శ్రీశైల మహాక్షేత్రానికి చేరుకోవడమే లక్ష్యంగా ఈ పాదయాత్ర సాగనుంది. నల్లమల అటవీ ప్రాంతం గుండా శివస్వాములు కాలినడకన ప్రయాణించనున్నారు. మార్గమధ్యంలో స్వాములకు పలుచోట్ల భక్తులు, గ్రామస్థులు అల్పాహారం, మంచినీటి సౌకర్యాలను కల్పించారు.ఫిబ్రవరి 8 నుండి 18 వరకు శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. జ్యోతిర్ముడి ధరించి పాదయాత్రగా వచ్చే శివస్వాములకు నిర్ణీత సమయాల్లో స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. చామలేడు నుండి బయలుదేరిన స్వాములకు గ్రామస్థులు, కుటుంబ సభ్యులు మంగళహారతులతో ఘనంగా వీడ్కోలు పలికారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మిర్యాలగూడ (వేములపల్లి),మేజర్ న్యూస్:** వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామానికి చెందిన గంజి.పుల్లమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న భారత రాష్ట్ర సమితి వేములపల్లి మండల అధ్యక్షుడు, మొల్కపట్నం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతురాలి అంత్యక్రియలు నిర్వహణకు గాను తక్షణ సహాయంగా రూ. 10.000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు. అధైర్య పడవద్దు అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటారని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పందుల జానకి రాములు గౌడ్, నాయకులు కానుగు రాములు గౌడ్ జేరిపోతుల .గిరిబాబు, బారి లింగయ్య. వినోద్ రెడ్డి రాచూరి అర్జున్ నవీన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్



**చిట్యాల, మేజర్ న్యూస్:** నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి ప్రజాగాయకురాలు వేముల పుష్పక్క జన్మదినం సందర్భంగా చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవులసుందర్ యాదవ్, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఆవుల మాధవి ఆదివారం నకిరేకల్‌లో ఆమె నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వలిగొండ కవిత సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ ఆవుల రమేష్ , మాజీ వార్డు మెంబర్ మెట్టు నాగశెంకర్ , మెట్టు పరమేష్ , సామజిక కార్యకర్త పొలిమేర దశరథ ఉన్నారు.

## విజయవంతంగా ముగిసిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ పరీక్షలు



**వలిగొండ, మేజర్ న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ పరీక్షల పట్ల భయం వీడెందుకు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు బయటికి తీసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందన్నారు భవిష్యత్తులో విద్యార్థులు పోటీ పరీక్షల్లో పాల్గొని ఈ పోటీ సమాజంలో ముందుండాలన్నారు మరియు వలిగొండ మండలంలో విజయవంతంగా సాగిన ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పరీక్షలు రెండు వందల మందికి పైగా పాల్గొని విజయవంతంగా జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ కుమార్,ఎండి ఫర్దిన్, బోనగిరి సాయి, సల్మాన్, ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల దూరం... తగ్గని స్నేహ బంధం..!



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** పాఠశాల రోజులలో మొదలైన స్నేహం జీవితాంతం నిలిచిపోతుంది. దూరం పెరిగినా, కాలం గడిచినా, నిజమైన స్నేహం తగ్గదు. పరస్పర విశ్వాసం అనురాగం ఉంటే దశాబ్దాల దూరం కూడా బాల్య స్నేహంతో దగ్గరవుతుంది. వారు ఒకప్పటి 1976-77 మర్రిగూడ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న బాల్య స్నేహితులు. ఎవరికి నచ్చిన రంగంలో వాళ్ళు ముందుకెళ్లారు. కాలం గడిచింది అన్ని బాధ్యతలు దాదాపు పూర్తయ్యాయి. ఇంకేం వారి వయసు పాఠశాలను నెమరు వేసుకుంది. అప్పటి బాల్యమంతా కలుద్దామనుకున్నారు. అప్పటి బాల్యమంతా హైదరాబాద్ ఒక రిసార్ట్లో కలిసి ఆప్యాయంగా పలకరించుకున్నారు. గత బాల్య స్మృతులను నెమరు వేసుకుంటూ అలాగే బలే తీసుకున్నారు. 50 సంవత్సరాల తర్వాత ఒకరోజు స్నేహితులతో గడపడం వారి ఆనందానికి అవధులు లేవు. ఈ కార్యక్రమంలో మునగాల వెంకటేశ్వరరావు, మిరియాల మారయ్య, బోనగిరి రాములు, మలిగిరెడ్డి అనంతరెడ్డి, హనుమంతరావు, హుస్సేన్, నిర్మల, పద్మ ,ఇందిరా 'సునీత, ప్రమోదిని, వినోదిని, భారతి తదితరులు హాజరయ్యారు.